# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 65, EDITOR:CHERUKU UPENDAR, DATE : FRIDAY 30 JUNE 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 65, ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శుక్రవారం 30 జూన్ 2023 పేజీలు : 4 వెల : 5/-


## తెలంగాణ ఐసెట్ ఫలితాలను విడుదల

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ ఐసెట్ ఫలితాలను వెల్లడయ్యాయి. హనుమకొండ కాకతీయ యూనివర్సిటీలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, టీఎస్ ఐసీఈటీ చైర్మన్ ప్రొఫెసర్ తాటి కొండ రమేశ్, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వీ వెంకట రమణ, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ఎస్కే మహమూద్, టీఎస్సీహెచ్ఈ సెక్రెటరీ శ్రీనివాసరావు విడుదల చేశారు. ఐసెట్లో నూకల శరణ్కుమార్ అనే విద్యార్థి మొదటి ర్యాంకు సాధించారు. సాయి నవీన్, రవిజేత వరుసగా రెండు, మూడు ర్యాంకులు సాధించారు. ఎంబీఏ ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి మే 26, 27 తేదీల్లో తెలంగాణలో 16, ఏపీలోని నాలుగు కేంద్రాల్లో పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. 70,900 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

## హస్తినలో
# కమలం కసరత్తు



న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు

హస్తినలో కమలం పార్టీ కసరత్తు చేస్తోంది. ప్రధాని నరేంద్రమోదీ నివాసంలో బీజేపీ సీనియర్ నేతలు భేటీ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై ఫోకస్ పెట్టారు. కొందరు కేంద్రమంత్రులను ఆయా రాష్ట్రాలకు అధ్యక్షులుగా చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. తెలంగాణ, ఏపీలోనూ అధ్యక్షులు మారవచ్చనే ప్రచారం జరుగుతోంది.ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలతో పాటు వచ్చే యేడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు బీజేపీ రెడీ అవుతోంది. ఎన్నికలు జరగబోయే ఆయా రాష్ట్రాల్లో నాయకత్వ మార్పుపై అధిష్ఠానం కసరత్తు చేపట్టింది. బుధవారం రాత్రి ప్రధాని మోదీ అధికారిక నివాసం 7- లోక్ కళ్యాణ్

మిగతా 2లో...

# మూగబోయిన ఉద్యమగానం..!





- గుండెపోటుతో తెలంగాణ గిడ్డంగుల చైర్మన్
- ఫోక్ సింగర్ సాయిచంద్ మృతి
- భౌతిక కాయానికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రుల పుష్పాంజలి
- ఉద్యమంలో సాయిచంద్ పాత్ర అజరామరం: సీఎం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ ఫోక్ సింగర్ సాయిచంద్ రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన ఫోక్ సింగరంగా చాలా ఫేమస్. ప్రస్తుతం ఆయన తెలంగాణ గిడ్డంగుల చైర్మన్గా ఉన్నారు. నిన్న రాత్రి నాగర్కర్నూలులో ఫ్యామిలీతో ఉన్నారు. ఫ్యామిలీతో కలిసి కారుకొండలోని తన ఫామ్లో హౌస్లో గడిపారు. ఆ టైంలోనే సాయిచంద్కు గుండెపోటు వచ్చింది. దీంతో ఆయన్ని నాగర్కర్నూలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు ఫ్యామిలీ మెంబర్. అక్కడ పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స హైదరాబాద్ తరలించాలన్న వైద్యుల సలహాతో కేర్లో చేర్పించారు. ఆయన్ని బతికించడానికి చేసిన ప్రయత్నం ఫలించలేదు. రాత్రి మృతి చెందినట్టు కేర్ వైద్యులు ప్రకటించారు. సాయిచంద్ మృతి సంగతి తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు ఒక్కొక్కరుగా ఆయన భౌతిక కాయాన్ని సందర్శిస్తున్నారు. ఆసుపత్రిలో ఆయన్ని చూసేందుకు వచ్చిన మంత్రి హరీష్ కంటతడి పెట్టారు. ఇది చూసిన పార్టీ శ్రేణులు కూడా బోరున విలపించారు. తెలంగాణ ఉద్యమ గాయకుడు, ప్రజా కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల

మిగతా 2 లో...

# 2న జనగర్జన..

ఖమ్మం- ప్రభాత సూర్యుడు



హై కమాండ్ ఆదేశంతోనే పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్నారు భట్టి..108 రోజులు 1250 కిలోమీటర్ల లక్ష్యంగా భట్టి ప్రజలతో మమేకమై నడుస్తున్నారు. జులై 2న ఖమ్మం జిల్లాలో అడుగు పెట్టడంతో ఆయన పాదయాత్ర ముగుస్తుంది. వైఎస్ మహాప్రస్థానంతో భట్టి పీపుల్స్ మార్చ్ పాదయాత్రను పోలుస్తున్న.. ఆయన అభిమానులు ముగింపు సభను ఓ రేంజ్లో నిర్వహించాలనుకున్నారు. మహాప్రస్థానం ముగింపు సభలాగే భారీయెత్తున జన సమీకరణ చేసి..రాహుల్ను చీఫ్ గెస్టుగా పిలిచి..సత్తా చాటాలనుకున్నారు. బట్ టోటల్ సీన్ మారింది. అనుకున్నదొక్కటి అవుతున్నదొక్కటి. బీఆర్ఎస్కు గుడ్బై చెప్పేసి చేతిలో

మిగతా 2లో...

## ఇప్పటి వరకు ట్రైలరే...
# ముందుంది సినిమా: కేటీఆర్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణలో మరో ఐదు నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారాన్ని దక్కించుకుంటుందని మంత్రికే టీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మొత్తంగా 99 స్థానాల్లో విజయం సాధిస్తామన్నారు. ఈ తొమ్మిదేళ్లలో ప్రజలు చూసింది కేవలం ట్రైలరే నన్నారు. కేసీఆర్ ఆలోచనల్లో ఇంకా చాలా ప్రణాళికలు ఉన్నాయ న్నారు. నానక్ రామ్ గూడలో క్రెడాయ్ కార్యాలయాన్ని కేటీఆర్ ప్రారంభించారు. హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని.. ద్వితీయ శ్రేణి నగరాల్లో 50వేల ఐటీ ఉద్యోగాలను సృష్టంచడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా గత ముఖ్య మంత్రులతో పోలిస్తే కేసీఆర్ ఎంత భిన్నంగా పరిపాలించారో విశ్లేషించారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్య మంత్రులుగా పని చేసిన చంద్రబాబు, వైఎస్ఆర్.. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్య ఉన్న తేడా ఏంటో మున్సిపల్ మంత్రి కేటీఆర్ వివరించారు. చంద్రబాబు ఐటీ, బిజి నెస్ రంగాలను ముందుకు నడిపిం చారు. తనను తాను ఒక సీఈవోగా అభివర్ణించుకునే వారన్నారు. వైఎస్ఆర్ రైతులు, సంక్షేమం, పేదలపై దృష్టి పెట్టారు.

మిగతా 3లో...

## టీ కాంగ్రెస్లో పొంగులేటి, జూపల్లి చేరిక తుఫాన్!..



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

టీ కాంగ్రెస్ అంటేనే అంతర్గత కొట్లాటలు.. పదవుల కోసం పాకులాటలు.. సొంత పార్టీ నాయకులపైనే అలకలు.. లుకలుకలు. ఇప్పుడు ఆ కొట్లాట ఢిల్లీకి చేరింది. మళ్లీ పాతకథే తెరమీదకి వచ్చింది. బీఆర్ఎస్

మిగతా 3లో...

## మైక్రో మేనేజ్మెంట్ కోసం
# మెగా ప్లాన్

న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు

2024 లోక్సభ ఎన్నికలతో పాటు రాబోయే పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా బీజేపీ అదిరిపోయే ప్లాన్ వేసింది. మైక్రో మేనేజ్ మెంట్ కోసం మెగా ప్లాన్ సిద్ధం చేసింది. పార్టీ పని తీరును సరళీకృతం చేయడానికి బీజేపీ మొదటి సారిగా దేశాన్ని మూడు విభాగాలుగా విభజిం చింది. ఇందుకోసం బీజేపీ ఉత్తర ప్రాంతం, దక్షిణ ప్రాంతం, తూర్పు ప్రాంతాన్ని నిర్ణయించింది. జులై 6, 7, 8 తేదీల?లో దేశంలోని వివిధ ప్రాంతాల?లో పార్టీ నేతలతో బీజేపీ అధ్యక్షుడు జేపి నడ్డా సమావేశం కాబోతున్నారు. ఈక్రమంలోనే జులై 6వ తేదీన ఈస్ట్ రీజియన్, 7న నార్త్ రీజియన్, 8న సౌత్ రీజియన్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో మండల, రాష్ట్ర ఇంఛార్జీలతోపాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, స్థానిక మంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, జాతీయ కార్యవర్గ సభ్యులు హాజరవుతారని బీజేపీ నాయకులు చెబుతున్నారు. జులై 6వ తేదీన గౌహతిలో ఈస్ట్ రీజియన్ సమావేశం జరగనుంది. ఇందులో బిహార్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, అసోం, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్,

మిగతా 2లో...

# ఆచితూచి కాంగ్రెస్ అడుగులు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అన్ని పార్టీలు పూర్తి స్థాయిలో వర్కౌట్ చేయడం మొదలు పెట్టాయి. ముఖ్యనేతలంతా వ్యూహ ప్రతి వ్యూహాల్లో మునిగి తేలుతున్నారు. ఈసారి డూ ఆర్ డై అన్నట్టుగా ఉంది కాంగ్రెస్ పార్టీ వ్యవహారం. అందుకే ఆచితూచి అడుగులేస్తోంది నాయకత్వం. చేరికలకు సంబంధించిన నిర్ణయాలన్నీ?పూర్తిస్థాయిలో ఏఐసీసీ కనుసన్ననల్లోనే జరుగుతున్నాయి. ఒకవేళ ఏవైనా పార్టీలతో పొత్తంటూ ఉంటే? సీట్ల సర్దుబాటు గురించి ఇప్పటికి ఇప్పుడు తేల్చేసేయాలని అనుకోవడం లేదు గాంధీభవన్ వర్గాలు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక, సర్వేల ఆధారంగానే అభ్యర్థుల ప్రకటన ఉంటుందన్న మాటకే కట్టుబడి ఉంది అధిష్టానం. ఇప్పుడే ఇతరులకు కమిట్మెంట్ ఇచ్చేస్తే తర్వాత ఇబ్బందులు వస్తాయని అనుకుంటోంది. ఈ పరిస్థితుల్లో అధికార బీఆర్ఎస్కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ కాంగ్రెస్ నాయకత్వానికి

మిగతా 2లో...



## రాహుల్ కాన్వాయ్ని అడ్డుకున్న పోలీసులు

ఇంఫాల్ - ప్రభాత సూర్యుడు

హింసాత్మక పరిస్థితులతో అట్టుడికిపోతున్న మణిపూర్ సందర్శనకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం అక్కడికి చేరుకున్నారు. 2 రోజులపాటు హింసాత్మక ప్రాంతాల్లో పర్యటించనున్నారు. అయితే

మిగతా 3లో...

## హస్తినలో కమలం కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

మార్గ్‌లో కీలక భేటీ జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ సహా మరికొందరు ముఖ్యనేతలు పాల్గొన్నారు.ప్రధాని మోదీ నివాసంలో అర్ధరాత్రి వరకు జరిగిన ఈ సమావేశంలో పలు రాష్ట్రాల్లో నాయకత్వ మార్పుతో పాటు కేంద్ర మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణపై చర్చించినట్టు తెలిసింది. రాష్ట్రాల అధ్యక్షులుగా కేంద్ర మంత్రులను పంపాలని అధిష్టానం నిర్ణయించినట్టు తెలిసింది. మరికొద్ది నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌తోపాటు తెలంగాణ, మిజోరం, బెంగాల్, ఒడిశా, ఏపీ రాష్ట్రాల నాయకత్వ మార్పుపై నేతలు చర్చించినట్లు సమా చారం. ఆయా రాష్ట్రాల్లో కేంద్రమంత్రులను పార్టీ అధ్యక్షులుగా పంపిస్తే, స్థానికంగా బలంగా ఉన్న ప్రత్యర్థిపార్టీకి ధీటైనా నేతలను రంగంలోకి దించినట్లు అవుతుందని బీజేపీ అధిష్ఠానం భావి స్తోంది. మధ్యప్రదేశ్‌కి నరేంద్రసింగ్ తోమర్, ఒడిశాకు ధర్మేంద్ర ప్రధాన్, తెలంగాణకు కిషన్‌రెడ్డి, రాజస్థాన్‌కు గజేంద్రసింగ్ షేకా వత్‌లను అధ్యక్షులుగా పంపించనున్నట్లు సమాచారం. ఏపీ, బెంగాల్, కర్నాటక నాయకత్వ మార్పుపై కూడా కసరత్తు జరిగినట్లు తెలుస్తోంది.తెలంగాణ బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో అగ్రనేతల మధ్య లుకలుకలు, విభేదాలు, వర్గపోరుకు దారితీశాయని అధిష్ఠానం గ్రహించింది. బీజేపీలో కొత్తగా వచ్చి చేరిన నేతలు, మొదటి నుంచి పార్టీలో ఉన్న నేతలకు మధ్య అగాథం ఏర్పడిందని భావిస్తోంది. పాత–కొత్తనేతల మధ్య సమన్వయం సాధించగలిగే సత్తా, సీనియారిటీ కిషన్‌రెడ్డికి మాత్రమే ఉందని, కొత్తగా పార్టీలో చేరినవారికి పగ్గాలు అప్పగిస్తే పార్టీశ్రేణులు తీవ్ర నైరాశ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని అధిష్ఠానం అంచనా వేసింది. ఈ క్రమంలో కిషన్‌రెడ్డికి ఇష్టంలేకపోయినా సరే, గురుతర బాధ్యతను ఆయనకు అప్పగిస్తూ రాష్ట్రానికి పంపిం చనున్నట్లు తెలుస్తోంది. ఈ వార్తలను కిషన్‌రెడ్డి ఖండిం చినా..హైదరాబాద్ వెళ్లేందుకు కాన్వాయ్ సిద్ధం చేసుకొని ఆగిపోవడం, అదే సమయంలో ప్రధాని నివాసంలో కీలకసమావేశం జరడగం ఊహాగానాలకు ఊతమి స్తోంది. బీజేపీలో సంస్థాగత మార్పులు అత్యంత సహజమ న్నారు ఈ పార్టీ నేత ప్రకాశ్‌రెడ్డిఇక ఏపీ బీజేపీలోనూ సంస్థాగత మార్పులు ఉండబోతున్నాయానే టాక్ వినిపిస్తోంది. పార్టీ అధ్యక్షుడు సోము వీర్రాజు మార్పు తథ్యమని..ఆ స్థానంలో కొత్త వ్యక్తికి బాధ్యతలు ఇ వ్వవచ్చనే వార్తలు వస్తున్నాయి. మొత్తానికి కమలం పార్టీ తీసు కునే డెసిషన్ వచ్చే ఎన్నికల్లో ఏ మేరకు ఫలితాలను ఇస్తుందో చూడాలి.

## ఆచితూచి కాంగ్రెస్ అడుగులు

(మొదటిపేజీ తరువాయి)

టచ్‌లోకి వచ్చారన్న ప్రచారం కలకలం రేపుతోంది. అయితే ఈ విష యంలో చాలా జాగ్రత్తగా ఉండాలనుకుంటోందట ఆ పార్టీ. అధికార పార్టీనుంచి వచ్చేస్తున్నారు కదా అని ఎకాఎకిన గేట్లెత్తేయ కుండా? ముందు అలాంటి వారి గురించి స్టడీ చేయాలను కుంటు న్నారట కాం గ్రెస్ నాయకులు. కొందరు పార్టీ మారతామని ఫీలర్స్ వదిలి? బీఆర్ఎస్‌లోనే తమ స్థానాన్ని పటిష్టం చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారని, అలాంటి వారి విషయంలో తొందరపడితే? అభాసుపాల వుతామని అనుకుంటోందట కాంగ్రెస్ నాయకత్వం. మరీ ముఖ్యంగా సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఆఖరు నిమిషంలో అవసరాన్నిబట్టి అలాంటి వారికి ఓకే చెప్పాలని అనుకుంటోందట.కాంగ్రెస్ నాయకత్వానికి టచ్‌లోకి వచ్చిన వారిలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే ఉన్నట్టు సమాచారం. ఆయన నియోజకవర్గంలో ఆధిపత్య పోరు తీవ్ర స్థాయిలో ఉందట. దాన్ని తట్టుకోలేక బీఆర్ఎస్ నుంచి బయటికి వచ్చే యాలనుకుంటున్నట్టు ప్రచారం జరుగుతోంది. పాలమూరు జిల్లాకు చెందిన మరో ఇద్దరు బీఆర్ఎస్ సీనియర్స్, ఒక ఎమ్మెల్సీ, మరో ఎమ్మెల్యే కూడా పార్టీ మారిపోతామంటూ కాంగ్రెస్ నాయకత్వానికి టచ్‌లోకి వచ్చినట్టు చెప్పుకుంటున్నారు. ఇందులో ఓ సిట్టింగ్ ఎమ్మెల్యే పొరుగు రాష్ట్రంలో ప్రాతినిధ్యం కోరుకుంటున్నట్టు తెలిసింది. ఎమ్మెల్సీ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని అనుకుంటున్నారట. అధికార పార్టీలో ఆ అవకాశం లేదు గనుక కాంగ్రెస్ గూటికి చేరాల నుకుంటున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఆర్థికంగా బలంగా ఉన్న ఆ నాయకుడు కాంగ్రెస్ నాయకత్వంతో సీరియస్‌గానే చర్చలు జరుపు తున్నట్టు తెలిసింది. అయితే చేరికల విషయంలో ఇంకా క్లారిటీ రావడం లేదట.. సదరు ఎమ్మెల్సీ అడుగుతున్న సీటును మరొకరికి ఇప్పిస్తామని కాంగ్రెస్‌లోని ఇద్దరు కీలక నాయకులు హామీ ఇచ్చినట్టు తెలిసింది. ఇప్పుడు ఆయన్ని కాదని బయటి నుంచి వచ్చే వ్యక్తికి ఇస్తే ఖచ్చితంగా లొల్లి ఉంటుందని అంచనా వేస్తున్న గాంధీభవన్ వర్గాలు ఎమ్మెల్సీకి గ్రీన్ సిగ్నల్‌పై వేచి చూసే ధోరణిలో ఉన్నాయట.బీఆర్ఎస్ నుంచి వచ్చేస్తామంటున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ విషయంలో కాంగ్రెస్ నాయకత్వానికి అనుమానాలు గట్టిగానే ఉన్నట్టు కనిపిస్తోంది.

## మూగబోయిన ఉద్యమగానం..!

(మొదటిపేజీ తరువాయి)

కార్పొరేషన్ ఛైర్మన్ సాయిచంద్ ఆకస్మిక మరణం పట్ల ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సాయిచంద్ మరణం పట్ల సీఎం సంతాపాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ట్విట్టర్ ద్వారా తెలియజేసింది. "చిన్న వయస్సులో సాయిచంద్ మరణం తనను తీవ్రంగా కలచివేసిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. సాయిచంద్ మరణంతో తెలంగాణ సమాజం ఒక గొప్ప గాయకున్ని, కళాకారున్ని కోల్పోయిందన్నారు. చిన్నతనంలోనే అద్భుతమైన ప్రతిభను సొంతం చేసుకున్న బిడ్డ సాయిచంద్ అన్నారు. మరింత ఉన్నతస్థాయికి ఎదిగే దశలో అకాల మరణం ఎంతో బాధాకరం" అని సీఎం విచారం వ్యక్తం చేశారు.రాష్ట్ర సాధనలో సాగిన సాంస్కృతిక ఉద్యమంలో సాయిచంద్ పాత్ర అజరామరంగా నిలుస్తుందని సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ కాలంలో సాయిచంద్ పాడిన పాటలను చేసిన సాంస్కృతిక ఉద్యమాన్ని సీఎం స్మరించుకున్నారు. సాయిచంద్ లేకుండా తన సభలు సాగేవి కావని సీఎం గుర్తు చేసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ కాలం నుంచి నేటి వరకు తన ఆట పాటలను నిరంతరాయంగా కొనసాగిస్తూనే ఉన్నారని తెలిపారు. తన ఆట పాటతో ప్రజలలో నాడు ఉద్యమ స్ఫూర్తిని నేడు అభివృద్ధి చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ బిడ్డని కోల్పోవడం తీరని లోటన్నారు సీఎం. శోకతప్త హృదయులైన సాయిచంద్ కుటుంబ సభ్యులు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే శక్తినివ్వాలని భగవంతున్ని ప్రార్థించారు సీఎం కేసీఆర్. వారి కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు. వారి కుటుంబ సభ్యులకు సీఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్, తెలంగాణ ఉద్యమ కారుడు,గాయకుడు సాయిచంద్ హఠాన్మరణం తీవ్రంగా కలిచి వేసిందన్నారు మంత్రి ప్రశాంత్ రెడ్డి. తనకు వ్యక్తిగతంగా ఎంతో బాధను కలిగిస్తోందని ప్రకటించారు. ఎప్పుడు ఎదురైనా ఆప్యాయంగా బాల్కొండ బంగారు కొండ మా ప్రశాంత్ అన్న అని పిలిచే తమ్ముడు ఇక లేడంటే నమ్మలేక పోతున్న. తన ఆట,పాటతో తెలంగాణ ఉద్యమంలో గొప్ప స్ఫూర్తివంతమైన పాత్ర పోషించారు. సమాజానికే ఆదర్శంగా నిలిచిన సోదరుడు సాయి చంద్ భౌతికంగా దూరమైనా, గాత్రంతో సజీవంగా ఉంటారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. అని ప్రకటన విడుదల చేశారు. వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుటూ వారికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సానుభూతి తెలిపారు.

**సాయిచంద్ మృతి పట్ల కేసీఆర్ సంతాపం**

తెలంగాణ ఉద్యమ గాయకుడు,ప్రజా కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ అకస్మిక మరణం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సాయిచంద్ మరణం పట్ల సిఎం సంతాపాన్నిప్రకటించారు. ఇంత చిన్న వయ స్సులో సాయిచంద్ మరణం తనను తీవ్రంగా కలచి వేసిందని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. సాయిచంద్ మరణంతో తెలంగాణ సమాజం వొక గొప్ప గాయకున్ని కళాకారున్ని కోల్పోయిందన్నారు. చిన్నతనంలోనే అద్భుతమైన ప్రతిభను సొంతం చేసుకున్న బిడ్డ సాయిచంద్ అన్నారు. మరింత ఉన్నతస్థాయికి ఎదిగే దశలో అకాల మరణం ఎంతో బాధాకరమని సిఎం విచారం వ్యక్తం చేశారు. రాష్టర సాధనలో సాగిన సాంస్కృతిక ఉద్యమంలో సాయిచంద్ పాత్ర అజరామరంగా నిలుస్తుందని సిఎం తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ కాలంలో సాయిచంద్ పాడిన పాటలను చేసిన సాంస్కృతిక ఉద్యమాన్ని సిఎం స్మరించుకున్నారు. సాయిచంద్ లేకుండా తన సభలు సాగేవి కావని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ కాలం నుంచి నేటి వరకు తన ఆట పాటలను నిరంతరాయం కొనసాగిస్తూనే వున్నాడని గుర్తు చేసుకున్నారు. తన ఆట పాటతో ప్రజలలో నాడు ఉద్యమ స్ఫూర్తిని నేడు అభివృద్ధి చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ బిడ్డని కోల్పోవడం తీరని లోటని సిఎం అన్నారు. శోకతప్త హృదయులైన సాయిచంద్ కుటుంబ సభ్యులు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే శక్తినివ్వాలని భగవంతున్ని ప్రార్థించారు. వారి కుటుంబానికి తాము అండగా వుంటామన్నారు. వారి కుటుంబ సభ్యులకు సిఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**కన్నీళ్లు పెట్టించిన ఉద్యమ గొంతుకే "సాయిచంద్**

తెలంగాణ ఉద్యమం అప్పుడప్పుడే ఊపందుకుంటున్న కీలక సమయమది. ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ వద్ద విద్యార్థి లోకమంతా కలిసి ధూంధాం నిర్వహించారు. ఆ సభకు లెక్కలేనంత జనం తరలివచ్చారు. ఆ సభలో ఉద్యమనాయకులంతా కొలువుదీరారు. ఆ సభలో ఓ విద్యార్థి నాయకుడు.. మైకు ముందు నిలబడి పాడిన ఓ పాట సమావేశానికి వచ్చిన అందరినీ భావోద్వేగానికి గురిచేసింది. ఎంతో మంది తల్లిదండ్రులను కన్నీళ్లు పెట్టించింది. ఇంకేంతో మంది యువతలో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చింది. కేవలం ప్రజలనే కాదు.. ఉద్యమాన్ని నడిపిస్తోన్న నాయకుడు కేసీఆర్‌ను కూడా కంటతడి పెట్టించింది ఆ గొంతుక. "రాతి బొమ్మల్లోనా కొలువైన శివుడా.. రక్తబంధము విలువ నీకు తెలియదురా".. అంటూ ఆయన గొంతు నుంచి వచ్చిన ఆ పాట ఇప్పటికీ తెలంగాణ లోకాన్ని ఒక్క క్షణం బావోద్వేగానికి గురిచేస్తుంది. అమరుల తల్లిదండ్రుల కన్నీళ్లనే అక్షరాలుగా మలిచి మిట్టపల్లి సురేందర్ రాసిన పాటను ఎంతో ఆర్ద్రతతో ఆలపించి.. రాతి గుండెలను కూడా కరిగించి కన్నీళ్లు పెట్టించిన ఉద్యమ గొంతుకే "సాయిచంద్".అప్పటివరకు ఎన్నో సభల్లో విద్యార్థి నాయకుడిగా సాయిచంద్ పాల్గొని.. ఎన్నో ఉద్వేగభరిత స్పీచులు ఇచ్చారు. కానీ.. ఈ ఒక్కపాటతో సాయించంద్‌కు ఉద్యమకారుడిగా, గాయకుడిగా తిరుగులేని గుర్తింపు వచ్చింది. ఇక అప్పటి నుంచి తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ ధూంధాం సభ జరిగినా.. సాయిచంద్ ఉండాల్సిందే అన్నట్టుగా మారిపోయింది. అదొక్క పాటే కాదు.. తెలంగాణపై ఆంధ్రపాలకుల దౌర్జన్యం, తెలంగాణ సమాజం పడుతున్న కష్టాలు, అమరుల బలిదానాలు.. ఇలా ఏ అంశానైనా.. తన పాట రూపంలో జనాల్లోకి తీసుకెళ్లి.. ఉద్యమాన్ని ఉవ్వెత్తునా ఎగిసిపడేలా చేయటంలో తనదైన పాత్ర పోషించాడు సాయిచంద్.అయితే.. సాయిచంద్ కేవలం ఉద్యమ పాటలే కాదు ధూంధాం సభల్లో పాడిన జానపదాలకు పూనకాలతో జనాలు స్టెప్పులేసేవాళ్లు. అయితే.. ఉద్యమానికే పరిమితం కాకుండా.. తెలంగాణ సాకారమైన తర్వాత కూడా ప్రజలకు వినిపిస్తూనే ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తనదైన పాటలతో ప్రజల్లోకి తీసుకెళ్లాడు సాయిచంద్. అంతేకాదు.. ఉద్యమ సమయం నుంచి ఇప్పటివరకు కేసీఆర్ సభ ఉందంటే.. అక్కడ సాయిచంద్ ఉండాల్సిందే.. ఆయన గొంతు నుంచి పాటలు జాలువారాల్సిందే. ఆనాడు ఉద్యమ పాటలతో చైతన్యాన్ని రగిలించిన సాయిచంద్.. అనంతరం అభివృద్ధి బాటలో పయనిస్తోన్న తెలంగాణ గురించి పాటలు ఆలపిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఓవైపు.. ఉద్యమ గాయకుడిగా మరోవైపు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్‌గా విధులు నిర్వహిస్తూ... బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారుకాగా.. ఆకస్మికంగా గుండెపోటుతో మరణించటం.. తెలంగాణ లోకాన్ని బావోద్వేగానికి గురిచేసింది. ఆయనతో పని చేసిన ఉద్యమకారులంతా కన్నీటిపర్యంతమవుతున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, రసమయి బాలకిషన్ ఇలా నేతలంతా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కంటతడిపెట్టుకున్నారు. చివరికి.. కేసీఆర్ కూడా సాయిచంద్ పాట గుర్తొచ్చి కన్నీళ్లు పెట్టుకున్నారంటే.. ఆయన పాట ఇప్పటికీ.. ఎప్పటికీ.. అమరమే..!

## 2న జనగర్జన..

(మొదటిపేజీ తరువాయి)

ముహూర్తం ఫిక్స్ చేసుకున్నారు. తన సొంత వ్యవసాయ క్షేత్రంలో వంద ఎకరాల్లో తెలంగాణ జన గర్జనపేరుతో అతిపెద్ద బహిరంగ సభను నిర్వహించి..తనేంటో తెలంగాణ మొత్తానికి తెలిసేలా చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. రాహుల్ సమక్షంలో చేరడానికి ఏర్పాట్లు కూడా చేసుకుంటున్నారు. ఇక్కడే పార్టీ పెద్దలకు ఓ చిక్కొచ్చి పడింది. అటు భట్టి పార్టీలో సీనియర్..పొంగులేటి పొలిటికల్‌గా సీనియర్ అయినా..పార్టీకి కొత్తే..కానీ ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌కు ఇద్దరూ అతి ముఖ్యులే..ఎవరి మాట కాదనలేం. తీసెయ్యలేం..అటు పాదయాత్ర ముగింపు సభ, ఇటు పొంగులేటి చేరిక ఒకే రోజు ఉండటంతో..రాహుల్ గాంధీ రెండు వేర్వేరు కార్యక్రమాలకు వెళ్లలేరు. పైగా?ఇలా చేయడం వల్ల అటు కేడర్, ఇటు పబ్లిక్‌లోకి రాంగ్ మెసేజ్ వెళ్తుంది. సో..ఇద్దరినీ ఒకే తాటిపైకి తీసుకురావాలని..రెండు కార్యక్రమాలు ఒకే వేదికపై చేయాలని..కాంగ్రెస్ స్ట్రాటజీ మీటింగ్‌లో రాహుల్ చెప్పారు. ఇందుకు భట్టిని ఒప్పించే బాధ్యతను ఠాక్రే భుజానికెత్తుకున్నారు. మామిళ్లగూడెంలో ఉన్న భట్టి శిబిరానికి వెళ్లారు.. వెంట పొంగులేటినీ తీసుకెళ్లారు. భట్టిని ఒప్పించారు. అంతవరకు తన పాదయాత్ర ముగింపు సభను సొంతంగా ఘనంగా నిర్వహించాలనుకున్న భట్టి..హైకమాండ్ఆదేశంతో ఒప్పుకోవాల్సి వచ్చిందిఆ తర్వాత జులై 2న జరిగే సభ విధివిధానాలపై ఠాక్రే, భట్టి, పొంగులేటి చర్చించారు. ఆ సభలో భట్టిని రాహుల్ ఘనంగా సన్మానించనున్నారని..అదే సమయంలో..పొంగులేటి చేరిక ఉంటుందని ఠాక్రే చెబుతున్నారు. జులై 2న ఖమ్మంలో అడుగు పెట్టే భట్టి పాదయాత్రకు పొంగులేటి ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే..హై కమాండ్ మాట విని..ఒకే వేదికపై ముగింపు సభకు భట్టి ఒప్పుకున్నా..ఆయన అభిమానుల్లో మాత్రం అసంతృప్తి కనిపిస్తూనే ఉన్నట్లు టాక్..

**భట్టి లెక్క తప్పిందా**

మూడు నాలుగు నెలల నుంచి మండుటెండల్లో భట్టి పాదయాత్ర నిర్వహించి, పార్టీని అధికారంలోకి తేవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు.ఈ సమయంలో భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపుగా ప్రత్యేక సభ ఉండాల్సిందేనని సీనియర్ నేతలు పట్టుబడుతున్నారు. భట్టికి మైలేజ్ వెళ్లకుండా మమ అనిపిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవర్గం నేతలు మాత్రం పొంగులేటి సభలోనే భట్టిని సన్మానిస్తే సరిపోతుందని భావిస్తున్నారు. అయితే, భట్టి పాదయాత్ర ముగింపు సభకు రాహుల్ లేదా ప్రియాంకగాంధీ హాజరయ్యే ఛాన్స్ ఉంది. ఈ విషయంపై నిన్న కాంగ్రెస్ స్ట్రాటజీ మీటింగ్‌లో కూడా చర్చ జరిగింది. అదే సమయంలో ఖమ్మంలో భట్టి ముగింపు సభ, పొంగులేటి చేరిక విషయాన్ని కూడా కొందరు సీనియర్ నేతలు అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.ఈ విషయంలో పీపుల్స్ మార్చ్ వర్సెస్ పొంగులేటి చేరికగా రెండు వర్గాలుగా మారిపోయాయి. దాంతో రాహుల్ కంప్లయింట్స్ వద్దే వద్దు.. పార్టీ అధికారంలోకి రావాలంటే ఏం చేయాలో చెప్పండి..గతంలో ఇదే చెప్పాను..మీడియా ముందు పార్టీ ఇంటర్నల్ ప్రాబ్లమ్స్ మాట్లడొద్దని సీరియస్ అయ్యారు. ఏదైనా ఉంటే ఖర్గే, కేసీ వేణుగోపాల్ దగ్గర చెప్పుకోవాలని రాహుల్ గట్టిగానే చెప్పినట్లు తెలుస్తోంది.

### మైక్రో మేనేజ్‌మెంట్ కోసం

## మెగా ప్లాన్

(మొదటిపేజీ తరువాయి)

టచ్‌లోకి వచ్చారన్న ప్రచారం కలకలం రేపుతోంది. అయితే ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలనుకుంటోందట ఆ పార్టీ.అధికార పార్టీనుంచి వచ్చేస్తున్నారు కదా అని ఎకాఎకిన గేట్లెత్తేయకుండా? ముందు అలాంటి వారి గురించి స్టడీ చేయాలనుకుంటున్నారట కాంగ్రెస్ నాయకులు. కొందరు పార్టీ మారతామని ఫీలర్స్ వదిలి? బీఆర్ఎస్‌లోనే తమ స్థానాన్ని పటిష్టం చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారని, అలాంటి వారి విషయంలో తొందరపడితే? అభాసుపాలవుతామని అనుకుంటోందట కాంగ్రెస్ నాయకత్వం. మరీ ముఖ్యంగా సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఆఖరు నిమిషంలో అవసరాన్నిబట్టి అలాంటి వారికి ఓకే చెప్పాలని అనుకుంటోందట.కాంగ్రెస్ నాయకత్వానికి టచ్‌లోకి వచ్చిన వారిలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే ఉన్నట్టు సమాచారం. ఆయన నియోజకవర్గంలో ఆధిపత్య పోరు తీవ్ర స్థాయిలో ఉందట. దాన్ని తట్టుకోలేక బీఆర్ఎస్ నుంచి బయటికి వచ్చేయాలనుకుంటున్నట్టు ప్రచారం జరుగుతోంది. పాలమూరు జిల్లాకు చెందిన మరో ఇద్దరు బీఆర్ఎస్ సీనియర్స్, ఒక ఎమ్మెల్సీ, మరో ఎమ్మెల్యే కూడా పార్టీ మారిపోతామంటూ కాంగ్రెస్ నాయకత్వానికి టచ్‌లోకి వచ్చినట్టు చెప్పుకుంటున్నారు. ఇందులో ఓ సిట్టింగ్ ఎమ్మెల్యే పొరుగు రాష్ట్రంలో ప్రాతినిధ్యం కోరుకుంటున్నట్టు తెలిసింది. ఎమ్మెల్సీ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని అనుకుంటున్నారట. అధికార పార్టీలో ఆ అవకాశం లేదు గనుక కాంగ్రెస్ గూటికి చేరాలనుకుంటున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఆర్థికంగా బలంగా ఉన్న ఆ నాయకుడు కాంగ్రెస్ నాయకత్వంతో సీరియస్‌గానే చర్చలు జరుపుతున్నట్టు తెలిసింది. అయితే చేరికల విషయంలో ఇంకా క్లారిటీ రావడం లేదట.. సదరు ఎమ్మెల్సీ అడుగుతున్న సీటును మరొకరికి ఇప్పిస్తామని కాంగ్రెస్‌లోని ఇద్దరు కీలక నాయకులు హామీ ఇచ్చినట్టు తెలిసింది. ఇప్పుడు ఆయన్ని కాదని బయటి నుంచి వచ్చే వ్యక్తికి ఇస్తే ఖచ్చితంగా లొల్లి ఉంటుందని అంచనా వేస్తున్న గాంధీభవన్ వర్గాలు ఎమ్మెల్సీకి గ్రీన్ సిగ్నల్‌పై వేచి చూసే ధోరణిలో ఉన్నాయట.బీఆర్ఎస్ నుంచి వచ్చేస్తామంటున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ విషయంలో కాంగ్రెస్ నాయకత్వానికి అనుమానాలు గట్టిగానే ఉన్నట్టు కనిపిస్తోంది. వాళ్ళు పార్టీ మారతామని ఫీలర్స్ వదిలి సొంత గూట్లో డిమాండ్ పెంచుకునే ఎత్తుగడలు వేస్తున్నారా? లేక నిజంగానే కండువా మార్చేందుకు సిద్ధంగా ఉన్నారా? అన్న విషయంలో ఇంకా క్లారిటీ రాలేదట. అందుకే అధికార పార్టీ నుంచి వచ్చే వారి విషయంలో? అందునా పదవిలో ఉండి వస్తామనే వారితో జాగ్రత్తగా ఉండాలని డిసైడయ్యారట కాంగ్రెస్ నేతలు. నిజంగా మారేదెవరు? సొంతగా మార్కెటింగ్ చేసుకున్నదెవరో తేలాలంటే? మరికొన్ని రోజులు ఆగాల్సిందే. నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, మేఘాలయ, త్రిపుర రాష్ట్రాల నుంచి పార్టీతో సంబంధం ఉన్న వ్యక్తులు సమావేశంలో పాల్గొంటారు.జులై 7వ తేదీన ఢిల్లీలో ఉత్తర ప్రాంత సమావేశం జరగనుంది. ఇందులో జమ్మూ–కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, చండీగఢ్, రాజస్థాన్, గుజరాత్, డామన్ డయ్యూ–దాదర్ నగర్ హవేలీ, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, హర్యానాకు చెందిన బీజేపీ నేతలు పాల్గొంటారు.జులై 8వ తేదీన హైదరాబాద్‌లో సౌత్ రీజియన్ సమావేశం జరగనుంది. ఇందులో కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ముంబై, గోవా, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ పార్టీల అధికారులతో చర్చలు జరుపుతారు.ప్రధాని నరేంద్ర మోదీ మధ్యప్రదేశ్ పర్యటన అనంతరం బుధవారం (జూన్ 28) రోజు ఆయన నివాసంలో బీజేపీ సమావేశం జరిగింది. ఈ భేటీలో 2023 చివరలో జరగనున్న మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలపై చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బీజేపీ ఆర్గనైజేషన్ లీడర్ బీఎల్ సంతోష్ పాల్గొన్నారు. అయితే సంస్థలో పునర్వ్యవస్థీకరణకు సంబంధించి మేధోమథనం తర్వాత ప్రధాని మోదీతో ఈ సమావేశం జరిగిందని, ఇలాంటి పరిస్థితిలో పార్టీలో చాలా మార్పులు జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది జనవరి నాటికి తెలంగాణ, మిజోరం, ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీల గడువు ముగియనుంది. ఈ ఏడాది చవరి నాటికి ఈ ఐదు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే బీజేపీ నేతలు.. ఎక్కువగా ఈ ఐదు రాష్ట్రాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా తరచుగా పర్యటనలు చేస్తున్నారు. ముఖ్యంగా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నెలలో రెండు సార్లు ఈ రాష్ట్రాలకు వెళ్లి వస్తున్నారు.

### జూలై 8న వరంగల్‌లో ప్రధాని పర్యటన

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు

తెలంగాణలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్నారు. ఈ మేరకు ప్రధాని తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. జూలై 8న వరంగల్‌లో ప్రధాని పర్యటించనున్నట్లు అధికారిక ప్రకటన విడుదలైంది. ప్రధాని అధికారిక కార్యక్రమాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని బీజేపీ నిర్ణయించింది. వరంగల్ పర్యటనలో భాగంగా కాజీపేట వ్యాగన్ ఓరలింగ్ సెంటర్‌కు మోదీ శంకుస్థాపన చేయనున్నారు.అలాగే వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కుకు కూడా ప్రధాని శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు.

## సంపాదకీయం

### హిందుత్వ నినాదాన్ని
# ఎత్తుకుంటున్న కాంగ్రెస్

అసలైన లౌకికవాదాన్ని అనుసరించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. కానీ ఆ పేరుతో మైనారిటీలకు పెద్దపీట వేస్తూ, మెజారిటీలను నిర్లక్ష్యం చేస్తూ వచ్చిందన్న విమర్శలు కాంగ్రెస్‌పై చాలాకాలంగా వినిపిస్తోంది. ఆ కారణంగానే ఒకప్పుడు బలమైన జాతీయ పార్టీగా ఉన్న కాంగ్రెస్ నేడు పార్లమెంటులో అత్యంత క్షీణదశకు చేరుకుందన్నది రాజకీయ విశ్లేషకుల మాట. అయితే తమకు దూరమైన మెజారిటీ హిందువులను ప్రసన్నం చేసు కోడానికి ఆ పార్టీ ఇప్పుడు హిందుత్వం వైపు మొగ్గుచూపుతోంది. లౌకికవాదం పేరుతో ఇన్నాళ్లుగా రాజకీయాలు చేసిన కాంగ్రెస్ ఇప్పుడు తన సిద్ధాంతాల నుంచి కాస్త దూరం జరుగుతున్నట్టుగా కనిపిస్తోంది. ఈ లౌకికవాదం కారణంగా దేశ జనాభాలో 80 శాతం ఉన్న హిందువులు తమకు మెల్లమెల్లగా దూరమవుతూ హిందుత్వవాద రాజకీయాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి దగ్గరయ్యారని కాంగ్రెస్ గ్రహించింది. అసలైన లౌకికవాదాన్ని అనుసరించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. కానీ ఆ పేరుతో మైనారిటీలకు పెద్దపీట వేస్తూ, మెజారి టీలను నిర్లక్ష్యం చేస్తూ వచ్చిందన్న విమర్శలు కాంగ్రెస్‌పై చాలాకాలంగా వినిపిస్తోంది. ఆ కారణంగానే ఒకప్పుడు బలమైన జాతీయ పార్టీగా ఉన్న కాంగ్రెస్ నేడు పార్లమెంటులో అత్యంత క్షీణదశకు చేరుకుందన్నది రాజకీయ విశ్లేషకుల మాట. అయితే తమకు దూరమైన మెజారిటీ హిందువులను ప్రసన్నం చేసుకోడానికి ఆ పార్టీ ఇప్పుడు హిందుత్వం వైపు మొగ్గ చూపుతోంది. అలాగని బీజేపీ తరహా హిందుత్వ రాజకీయాలు కాకుండా.. తాము హిందువులకు వ్యతిరేకం కాదు అని నిరూపించుకునే ప్రయత్నాలు చేస్తోంది. హిందుత్వ ప్రభావం ఎక్కువగా ఉన్న ఉత్తర, మధ్య భారత రాష్ట్రాల్లో 'సాఫ్ట్ హిందుత్వ' (హిందుత్వ అనుకూల) విధానాలను అనుసరిస్తోంది. ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరుపుకోనున్న చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో హిందూ ఓటర్లను ఆకట్టుకోడానికి హిందుత్వ అనుకూల వ్యూహంతో ముందుకెళ్తోంది. తద్వారా రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని, మధ్యప్రదేశ్‌లో చేజారిన అధికారాన్ని తిరిగి దక్కించుకోవాలని చూస్తోంది.రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ వివిధ వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. జనాభాలో దాదాపు 5.65 శాతంగా ఉన్న రాజ్‌పుత్ వర్గాన్ని సంతృప్తిపరిచే లక్ష్యంతో 'వీర్ శిరోమణి మహారాణా ప్రతాప్ బోర్డు' ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 2 శాతంగా ఉన్న యాదవ సమాజాన్ని ప్రసన్నం చేసుకోడానికి 'శ్రీ కృష్ణ బోర్'ను ఏర్పాటు చేస్తున్నట్లు కూడా ఆయన ప్రకటించారు. అలాగే జాట్‌లు, ధోబీలు, సైనాలతో సహా ఇతర సంఘాల కోసం అనేక బోర్డులు ఇప్పటికే ఏర్పాటయ్యాయి. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో సేవలందించేందుకు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన 16 మంది మహిళా పూజారులను సీఎం గెహ్లాట్ నియమించారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరి ంచుకోవాలని బ్రాహ్మణ సంఘాల నుంచి వ్యతిరేకత ఎదురైనప్పటికీ వెనక్కు తగ్గలేదు. కులాలను ఆకట్టుకునే ప్రయత్నాలు హిందుత్వ ఎజెండాలో భాగం కానప్పటికీ.. ఈ వర్గాల్లో మెజారిటీ ఓటర్లు హిందుత్వ భావజాలంతో బీజేపీకి అండగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో వారిని ఆకట్టుకోడానికి ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కులానికొక బోర్డు ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు ఎన్నికల వ్యూహరచనపై పార్టీ సమావేశాన్ని నిర్వహించడానికి వేదికగా సలాసర్ బాలాజీ ఆలయాన్ని ఎంచుకున్నారు. ఈ సమావేశం జులై 1, 2 తేదీల్లో జరగనుంది. ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో సైతం కాంగ్రెస్ దేవాలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. సొంతగడ్డపై కాషాయ దళాన్ని సవాలు చేసే ప్రయత్నాల్లో భాగంగా ఈ చర్యకు పూనుకుంది.రాజస్థాన్‌లో కాంగ్రెస్ వైఖరి ఇలా ఉంటే మధ్యప్రదేశ్‌లో మరో అడుగు ముందుకేసింది. అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తూ.. హిందుత్వ గ్రూపు బజరంగ్ సేనను తన శ్రేణిలోకి చేర్చుకుంది. మాజీ సీఎం కమల్ నాథ్ నాయకత్వంలో కాంగ్రెస్ రాష్ట్రంలో సాఫ్ట్ హిందుత్వను అనుసరిస్తోంది. తన నియోజకవర్గమైన చింద్వారాలో ఎత్తైన హనుమంతుడి విగ్రహాన్ని నిర్మించడం, వివిధ మతపరమైన సమావేశాల్లో పాల్గొనడం వంటి కార్యక్రమాలను చేపట్టింది. జ్యోతిరాదిత్య సింధియా తిరుగుబాటు ద్వారా ప్రభుత్వాన్ని కూలదోసి కమల్ నాథ్‌ను గద్దెదించిన బిజెపికి ఈసారి మరిన్ని ఎక్కువ సీట్లు సాధించి గట్టి గుణపాఠం చెప్పాలని ఆ పార్టీ భావిస్తోంది. రాష్ట్రంలో 91 శాతం ఉన్న హిందువుల మనసు గెలవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్న కమల్ నాథ్.. హిందుత్వ విధానం బీజేపీకి మాత్రమే సొంతం కాదు అంటున్నారు. ఈ నెల ప్రారంభంలో మధ్యప్రదేశ్‌లో తన ప్రచారాన్ని ప్రారంభించిన ప్రియాంక గాంధీ, రాష్ట్ర ప్రజలకు ఐదు హామీలను ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె నర్మద నది ఒడ్డున నిలబడి అబద్ధాలు చెప్పనని వ్యాఖ్యా నించారు. నర్మద నది కేవలం మధ్యప్రదేశ్ వాసులకే కాదు, ప్రపంచంలోని హిందువులకు పవిత్ర నదుల్లో ఒకటనే విషయం తెలిసిందే.పార్టీ వివిధ హిందూ దేవాలయాల పూజారులను ఆకర్షించడంతో పాటు ఆలయ సందర్శనలలో నిమగ్నమై ఉండటానికి నిరంతరం ప్రయత్నిస్తోంది. ఏప్రిల్‌లో పార్టీ ధరమ్ సంవాద్‌ను నిర్వహించింది. దులో వివిధ హిందూ దేవాలయాల నుండి 500 మంది పూజారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులకు గౌరవ వేతనం ఏర్పాటు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కమల్ నాథ్ ప్రకటించారు.ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ తన సాఫ్ట్ హిందుత్వ ఎజెండాను చాలా కాలం నుంచే అమలు చేస్తూ వస్తోంది. ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ కాంగ్రెస్ సిద్ధాంతాలను పక్కనపెట్టి ప్రజా హిందుత్వ రాజకీయాలలో పాల్గొనడం ద్వారా ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. బఘెల్ ప్రభుత్వం ఇటీవల రాయ్‌ఘర్‌లో 'ది నేషనల్ రామాయణ ఉత్సవం' నిర్వహించింది. ఈ ఉత్సవాల్లో కంబోడియా, ఇండోనేషియాకు చెందిన రామాయణ మదాలీలు అరణ్య కాండ్‌పై ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ చాలీసా సామూహిక పఠనంతో పాటు రోజువారీ మహా-హారతి వంటి కార్యక్రమాలు కూడా ఉన్నాయి. రాముడితో తనకున్న అనుబంధాన్ని చాటుకుంటున్న భగేల్ అంతర్జాతీయ రామాయణ ఉత్సవానికి బడ్జెట్‌లో రూ.12 కోట్లు కేటాయించారు. అదనంగా, కౌశల్య మహోత్సవ్ (రాముడి తల్లి వేడుక), రాంలీలా మరియు మానస్ గానం వంటి హిందూ కార్యక్రమాల కోసం రూ.10 కోట్లు ప్రకటించారు.భాగేల్ నాయకత్వంలో కాంగ్రెస్ మాతా కౌసల్య ఆలయ పునరుద్ధరణను కూడా చేపట్టింది. అంతేకాకుండా, హిందుత్వం అనేది బిజెపికి మాత్రమే పరిమితం కాదనే సందేశాన్ని అందజేయడానికి ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాలను సందర్శిస్తున్నారు. బీజేపీ హిందుత్వ రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అదే బాటలో నడవడంపై ఈ మూడు రాష్ట్రాల్లో చర్చ జరుగుతోంది. అయితే కేవలం హిందత్వ అనుకూల విధానం ఒక్కటే బీజేపీని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీకి సరిపోదన్న అభిప్రాయం వ్యక్తంమవుతోంది. బీజేపీని ఎదుర్కొనేందుకు ఈ కొత్త వ్యూహం కొంత మేర కాంగ్రెస్‌కు కలిసొచ్చినా.. బీజేపీ జోరుకు అడ్డుకట్ట వేయాలంటే కాంగ్రెస్ చేయాల్సింది ఇంకా చాలా ఉందని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. మొత్తంగా కొన్ని దశాబ్దాలుగా లౌకికవాదం పేరుతో ఆ పార్టీ విస్మరించిన మెజారిటీ హిందూ ఓటర్లలో ఈ సాఫ్ట్ హిందుత్వ ఎంత మేర మార్పు తీసుకొస్తుంది అన్నది ఇప్పటికైతే ప్రశ్నార్థకమే. ఎన్నికల ఫలితాల అనంతరం విశ్లేషణల్లో కాంగ్రెస్ అనుసరిస్తున్న ఈ సరికొత్త వ్యూహం ఫలించిందా లేదా అన్నది తెలుస్తుంది.

# గ్రూప్- 4 వ్రాత పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు**
**జిల్లా లో మొత్తం 73 పరీక్ష కేంద్రాలు**
**జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**




**జగిత్యాల - ప్రభాత సూర్యుడు :** టీఎస్పీఎస్సీ గ్రూప్-4 రాత పరీక్ష కు సంబంధించి జిల్లాలో మొత్తం 73 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని ఈ పరీక్ష కేంద్రాల వద్ద కేంద్రాల వద్ద జూలై 01 ,2023 నాడు ఉదయం 06:00 నుండి సాయంత్రం 6:00 గం: వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 100 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్షా సమయాని కంటే 2 గంట ముందే కేంద్రానికి చేరు కోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వివరా లుమెట్పల్లి-11,కోరుట్ల -20రాయికల్ -04, జగిత్యాల టౌన్-27,జగిత్యాల రూరల్-07 మల్యాల-02, కొడిమ్యల-01గొల్లపల్లి -01, మొత్తం=73 పరీక్ష కేంద్రాలు జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. టీఎస్పీఎస్సీ గ్రూప్-4 పరీక్ష వ్రాసే అభ్యర్థులకు జిల్లా ఎస్పీ సూచనలు పరీక్షల సమయాలు పేపర్- 1 ఉదయం 10:00 నుండి మద్యాహ్నం 12:30 గంటల వరకు,, మరియు పేపర్- 2 మధ్యాహ్నం 2: 30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహిం చబడుతుంది. చివరి నిమిషంలో వచ్చి ఇబ్బంది పడకుండా సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అభ్యర్థులకు సూచించారు. పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు, సెల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు, వాచ్లు, క్యాలిక్యులేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరు. చెప్పులు మాత్రమే వేసుకొని రావాలి. షూ వేసుకుని పరీక్షా కేంద్రానికి రావద్దు. అభ్యర్థులను మెటల్ డిటెక్టివ్ ద్వార పరిశీలించి పరీక్ష కేంద్రంలోనికి పంపించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ భాస్కర్ తెలిపారు.

# యాదాద్రికి పోటెత్తిన భక్తులు

**యాదాద్రి భువనగిరి - ప్రభాత సూర్యుడు :** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయానికి తొలి ఏకాదశి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా భక్తులు పోటెత్తారు.. ఉదయం 4 గంటల నుండి స్వామివారి గిరి ప్రదక్షణలో వేలాదిమంది భక్తులు స్వామివారిని నేరుగా ప్రసన్నం చేసుకునేందుకు భక్తి శ్రద్ధలతో గిరి ప్రదక్షిణం నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా ఆలయంలో శతఘటభిషేకం నిర్వహించారు స్వామివారి అభిషేకానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తొలి ఏకాదశి సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో లక్ష్య పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.

# బస్సు బోల్తా..ప్రయాణికులకు గాయాలు

**యాదాద్రి భువనగిరి -ప్రభాత సూర్యుడు :** వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. ఘటనలో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదస్థలానికి చేరుకున్నపోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. బెంగళూరు నుండి హైదరాబాద్ మీదుగా వరంగల్ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ ఏసి బస్సు వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై బోల్తా పడింది. అతివేగమే ప్రమాదానికి కారణం. బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారు. వారందరికీ గాయాలు అయ్యాయి. బీబీనగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న గుంతలో ప్రైవేటు ట్రావెల్స్ బస్ బోల్తా పడింది. స్థానికులు ముందు అద్దాన్ని పగలగొట్టి ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీశారు. గాయపడిన వారిని 108 సహాయంతో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

### ఆపదలో ఉన్న గుండెకు
# అండగా నిలిచిన మంత్రి వేముల

**గుండె ఆపరేషన్ కోసం 3 లక్షల ఎల్ఓసి అందజేసిన మంత్రి వేముల**



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** బాల్కొండ మండల కేంద్రానికి చెందిన బండి పెద్ద మల్లయ్య యాదవ్ గుండె సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్నాడు ఈవిషయం స్థానిక నాయకులు ద్వారా మంత్రి దృష్టికి తీసుకురాగా హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో గుండె ఆపరేషన్ కొరకు 3 లక్షల రూపాయల ఊాఅ మంజూరు చేయించారు. హైద్ రాబాద్ లోని మంత్రుల నివాసంలో గురువారం 3 లక్షల రూ. ఎల్ఓసి కాపీని బాధిత సోదరుడు బండి నడ్పి మల్లయ్యకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు.నిరుపేదలమైన మాకు గుండె ఆపరేషన్ కొరకు మూడు లక్షల ఊాఅ మంత్రి మంజూరు చేశారని,ప్రశాంత్ రెడ్డి మేలు మర్చి పోలేమని,జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేసారు. బాల్కొండ సర్పంచి భూస సునీత-నరహరి, బిఆర్ఎస్ పార్టీ బాల్కొండ మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్ మంత్రి వెంట ఉన్నారు.

# నేడు 59 జీఓ పట్టాల పంపిణీ

**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు :**
అర్హులైన అభ్యర్థులకు జీఓ 59 ద్వార మంజూరైన పట్టాలను నేడు పెద్ద అంబర్ పేట్ లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఏర్పాటు కార్యక్రమంలో అందజేయనున్నారు. ఈ కార్ర్యమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన 605 మంది లబ్ధిదారులకు ధృవీకరణ పట్టాలను అందజేస్తారని అబ్దుల్లాపూర్ మెట్ తహసిల్దార్ అనితారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



మెట్రో రైల్ సాధన సమితి కన్వీనర్, ప్రభాత సూర్యుడు దినపత్రిక చీఫ్ ఎడిటర్ కస్బా శంకర్‌రావును పటాన్ చెరులోని తన స్వగృహంలో సుప్రీంకోర్టు న్యాయవాది గంప శేషగిరి రావు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఇరువురు తెలంగాణ రాష్ట్ర తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు.
**- పటాన్‌చెరు, ప్రభాత సూర్యుడు**

### ఇప్పటి వరకు ట్రైలరే...
# ముందుంది సినిమా

(మొదటి పేజీ తరువాయి)

వారిద్దరూ కేవలం కొన్ని రంగాలనే ఎంచుకొని రాష్ట్రాన్ని పాలించారున్నారు. కానీ, సీఎం కేసీఆర్ తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటూనే.. మరో వైపు వ్యవసాయాన్ని అగ్రగామిగా నిలిపారన్నారు. రైతులు, ప్రజల సంక్షేమాన్ని కూడా ఆయన మారువలేదని మంత్రి కేటీఆర్ క్రెడాయ్ సభ్యులుకు తెలిపారు. అన్ని వర్గాల వారి సంక్షేమానికి కేసీఆర్ పని చేసినందున వచ్చే ఎన్నికల్లో ఆయన మరోసారి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 24 గంటల కరెంటు ఇస్తున్నాము. నీళ్ల బాధ తీరింది. ఎండాకాలంలో కూడా చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయిన కేటీఆర్ చెప్పారు. 1940లో కట్టిన అప్పర్ మానేరు కోసం రైతులు హైదరాబాద్ వరకు పాదయాత్రలు చేసిన రోజులు ఉన్నాయి. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టు ఎండాకాలంలో కూడా నిండు కుండలా ఉందని చెప్పారు. ఇలాంటి మార్పులు రావాలంటే నాయకుడిలో చిత్తశుద్ధి, అకుంఠిత దీక్ష ఉండాలని మంత్రి కేటీఆర్ అన్నారు. 67 ఏళ్లలో జరగని అభివృద్ధి 9 ఏళ్లలోనే సాధ్యపడిందంటే అందుకు సీఎం కేసీఆర్ దార్శనికతే కారణమని మంత్రి కేటీఆర్ అన్నారు.హైదరాబాద్ నగరం నాది అని చెప్పుకోవడానికి మనమే కాకుండా, మన పిల్లలు కూడా గర్వ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో ఎన్నో అనుమానాలు, అపోహలు ఏర్పాడ్డాయి. ముఖ్యంగా నిర్మాణ రంగంలో ఉన్న వాళ్లు చాలా కంగారు పడ్డారు. 10 ఏళ్ల క్రితం ఇందిరా పార్క్ వద్ద పారిశ్రామికవేత్తలు ధర్నా చేశారు. పవర్ హాలీడేలు పెడితే మేము ఎలా బతకాలి, మా కార్మికులకు ఎలా ఉపాధి దొరుకుందని ఆవేదన చెందారు. ఒక వైపు రైతుల ధర్నాలు. మోటార్లకు కరెంటు కావాలని.. మరోవైపు నీళ్ల గోస ఉండేది. అప్పట్లో ఊర్లలోకి పోవాలంటే భయమేస్తుండేది. కరెంటు, నీళ్లకు కూడా ఈ ప్రాంతం చాలా ఇబ్బంది పడిందని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. సాయిచంద్ మరణంతో కార్యక్రమం రద్దు చేయాలనుకున్నామని.. కానీ తప్పనిసరి పరిస్థితుల్లో కార్యక్రమానికి హాజరయ్యానని కేటీఆర్ తెలిపారు.

# టీ కాంగ్రెస్‌లో పొంగులేటి, జూపల్లి చేరిక తుఫాన్!..

(మొదటి పేజీ తరువాయి)

బహిష్కత నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావుసహా మరికొందరు సోమవారం ఢిల్లీ రాహుల్‌గాంధీతో సమావేశం కాగా, వారికి వ్యతిరేకంగా అప్పుడే కాంగ్రెస్ మార్క్ గ్రూప్ రాజకీయాలు ఊపందుకొన్నాయి. వీరి చేరికపై తెలంగాణ కాంగ్రెస్‌లో ఎవరెవరు ఏమనుకుంటున్నారు చూస్తే ..వీరి చేరికపై తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న ఖమ్మం ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరి..ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేతో సమావేశమయ్యారు. కేంద్ర మాజీమంత్రి అయిన తనకు చెప్పకుండానే పొంగులేటిని పార్టీలో ఎలా చేర్చుకుంటారని అసంతృప్తి వెళ్లగక్కారు. తమ స్వార్థం కోసం కాంగ్రెస్‌ను ఉపయోగించుకోవాలనుకునే వారికి అంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరమేంటని ఠాక్రేను నిలదీశారు. ఇక టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా మాణిక్‌రావు ఠాక్రేతో భేటీ అయి ఇదే విషయంపై పెదవి విరిచినట్టు తెలిసింది. ఇదిలా ఉంటే..కాంగ్రెస్ గూటికి చేరేందుకు ఢిల్లీకి వెళ్లిన పొంగులేటి, జూపల్లిని టీ కాంగ్రెస్‌లోని కొందరు నాయకులు దగ్గరుండి మరీ రాహుల్‌గాంధీతోపాటు ప్రియాంకగాంధీని కూడా కలిపించారు. రాహుల్ ఒక్కరినే కలిస్తే సరిపోతుందని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చెప్పినా..ఆయన వ్యతిరేక గ్రూపు నాయకులు కావాలనే తమ క్రెడిట్ కోసం ప్రియాంక వద్దకూ ఆ ఇద్దరిని తీసుకెళ్లారట. ఈ ఇద్దరి చేరిక సందర్భంగా ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో రేవంత్ వ్యతిరేక వర్గీయులు చేసిన హడావుడి అంతా ఇంతా కాదట. పొంగులేటి, జూపల్లి చేరికలో రేవంత్‌రెడ్డి ప్రమేయం కంటే తమ కృషే ఎక్కువుందని చెప్పుకొనేందుకు సీనియర్ నేతలు మధుయాష్కీ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెగ బిల్డప్ ఇచ్చారని రేవంత్‌రెడ్డి వర్గీయులు వాపోతున్నారు.

# రాహుల్ కాన్వాయ్‌ని అడ్డుకున్న పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర రాజధాని ఇంఫాల్ నుంచి ఉద్రిక్త పరిస్థితులు అధికంగా ఉన్న చుర చంద్ పుర్‌కి బయలుదేరిన రాహుల్ కాన్వాయ్‌ని రాష్ట్ర పోలీసులు అడ్డుకున్నారు. ఇంఫాల్‌కు 20 కిలోమీటర్ల దూరంలోని బిష్ణుపూర్ వద్ద ఆపివేశారు. భద్రతపై ఆందోళనలు నెల కొనడం తోనే కాన్వాయ్‌ని నిలిపివేసినట్టు వివరించారు. రాహుల్ గాంధీ కాన్వాయ్‌ని అడ్డుకునే అవకాశాలున్నాయని, పొరపాటు దాడి జరిగే అవకాశాలు లేకపోలేదని, భద్రతా పరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉండడంతోనే కాన్వాయ్‌ని నిలిపివేశామని బిష్ణుపూర్ ఎస్పీ చెప్పారు. అక్కడి పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయని, గత రాత్రి కూడా ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని వివరించారు. రోడ్డు మార్గాన వెళ్లే అవకాశం లేకపోవడంతో హెలికాప్టర్ ద్వారా వాయుమార్గంలో చురచంద్‌పుర్‌కి చేరుకోవాలని రాహుల్ గాంధీ నిర్ణయించారు. మరికొద్దిసేపట్లో చేరుకునే అవకాశాలున్నాయి. రాహుల్ తన 2 రోజుల మణిపూర్ పర్యటనలో భాగంగా రిలీఫ్ క్యాంప్‌లను సందర్శించాలనుకున్నారు. అక్కడి పౌర సమాజ ప్రతినిధులతో చర్చించాలని భావించారు. ఇందులో భాగంగానే చురచంద్‌పూర్ వెళ్లాలనుక ంటు న్నారు. కాగా మే 3న హింస మొదలైన నాటి నుంచి రాహుల్ గాంధీ మణిపూర్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. దాదాపు రెండు నెలలుగా అక్కడ హింసాత్మక పరిస్థితులు నెల కొన్నాయి.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ : ఎమ్మెల్యే కేపి వివేకానంద్



**కుత్బుల్లాపూర్ – ప్రభాతసూర్యుడు :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ పరిది, నిజాంపేట్ మున్సిపాలిటి పరిధిలోని బాచుపల్లి సాయినగర్ దేవేందర్ నగర్‌లో గల ఈద్గాలో ముస్లీంల పవిత్ర పండుగ బక్రీద్ (ఈద్– ఉల్– ఆదా)ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొనీ ముస్లీం సోదరులకు ఎమ్మెల్యే బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగానికి ప్రతీక బక్రీద్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలాజీ నాయక్, సురేష్ రెడ్డి, విజయ లక్ష్మి వెంకట సుబ్బారావు, గాజుల సుజాత, కో–ఆప్షన్ మెంబర్ మరియు ముస్లీం మైనార్టీ చైర్మన్ సలీం, మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఎం.నబీ సీనియర్ నాయకులు కొలను గోపాల్ రెడ్డి, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో కొత్త ట్రాన్స్ఫార్మర్



**కుత్బుల్లాపూర్ – ప్రభాత సూర్యుడు :** ఎన్నో రోజుల నుంచి మరమ్మతుకు నోచుకోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌తో కుత్బు ల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట, కాంటన్ పార్క్ విల్లాస్‌కు చెందిన విద్యుత్ వినియో గదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గురువారం ఏరియా కమిటీ మెంబర్ అనిల్ గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి కొత్త ట్రాన్స్ఫార్మర్ మంజూరిచేశారు. ట్రాన్స్ఫార్మర్ బిగించడంతో వినియో గదారులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## జూలై నెలలో సగం రోజులే పని చేయనున్న బ్యాంకులు

**హైదరాబాద్ –ప్రభాతసూర్యుడు :** జూలై నెలలో బ్యాంకులు సగం రోజులే పని చేయనున్నాయి. ఎందుకంటే జూలైలో బ్యాంకులకు ఏకంగా 15 రోజులు సెలవులున్నాయి. ఆదివారాలు, రెండో శనివారం, నాలుగో శనివారంతో పాటు జాతీయ సెలవు దినాలు, ఇతర సెలవు దినాలు కలుపుకుంటే మిగిలింది 15 రోజులే. కాబట్టి జూలైలో బ్యాంకులు 15 రోజులే పని చేయనున్నాయి. ఇందులో 5 ఆదివారాలు, రెండు శనివారాల రూపంలో వారాంతపు సెలవులే7 ఉండనున్నాయి. మిగిలిన 8 రోజులు దేశంలోని వివిధ ప్రాంతాల్లో పలు కారణాలతో బ్యాంకులు పని చేయవు. కస్టమర్లు ఇది గమనించడం మంచిది. అయితే బ్యాంకులు పని చేయకపోయినప్పటికీ ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు నిత్యం అందుబాటులో ఉంటాయి. కాగా బ్యాంకులు పని చేయని తేదీలు ఇలా ఉన్నాయి. 2, 5, 6, 8, 9, 11, 13, 16, 17, 21, 22, 23, 28, 29, 30 తేదీలలో బ్యాంకులు పని చేయవు.

## హైదరాబాద్‌లో రూ.40 కోట్ల మరొక భారీ స్కామ్

**హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు :** హైదరాబాద్‌లో మరొక భారీ మోసం వెలుగు చూసింది. పన్ను రిఫండ్ కుంభకోణాన్ని ఆదాయపు పన్ను శాఖ బట్టబయలు చేసింది. 40 కోట్ల రూపాయల స్కామ్‌ని ఐటీ అధికారులు బయటపెట్టారు. దీనిలో 8 మంది ట్యాక్స్ కన్సల్టెంట్‌లు, రైల్వేలు, పోలీసు శాఖలకు చెందిన పలువురు ఉద్యోగుల పాత్ర ఉన్నట్టు ఐటీ అధికారులు గుర్తించారు. హైదరాబాద్, విజయవాడల్లోని పలు ఐటీ కంపెనీల్లో సోదాలు జరిగాయి. ఐటీ శాఖనే బురిడి కొట్టించిన కంపెనీలు, వ్యక్తులపై కేసులు నమోదుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ముందస్తుగా కంపెనీలు, వ్యక్తులకు నోటీసులు ఇవ్వనున్నట్లు ఐటీ అధికారులు తెలిపారు. అదనపు కన్సల్టెంట్‌లు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులను గుర్తించే పనిలో అధికారులు ఉన్నారు. నిజాంపేట్, ఎల్బీనగర్, వనస్థలిపురంలోని పలు ప్రాంతాల్లో ఐటీ సోదాలు నిర్వహిస్తోంది. ఈ స్కాం లో కన్సల్టెంట్లు, ఉద్యోగులు ఉన్నారని ఐటీ అధికారులు తెలిపారు. కన్సల్టెంట్‌లు, ఏజెంట్ల రీఫండ్ మొత్తంపై 10% కమీషన్ కోసం రిటర్న్‌లను దాఖలు చేశారు. 2017లో సైతం ఐటీ ఇదే తరహా మోసాన్ని గుర్తించింది. 200 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులలో ఉన్న వైకల్యాలు, దీర్ఘకాలిక అనారోగ్యాల ద్వారా తప్పుడు రీఫండ్‌లను క్లెయిమ్ చేశారని ఐటీ అధికారులు తెలిపారు.

# గ్రూప్ -4 పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలి

**పరీక్ష సమయానికి 15 ని. ముందే మెయిన్ గేట్ క్లోజ్**
**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**



**జగిత్యాల –ప్రభాత సూర్యుడు :** జూలై –1న ఉదయం 10 గంటల నుండి 12–30 గంటల వరకు , మధ్యాహ్నం 2–30 నుంచి 5 గంటల వరకు నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ –4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో, ముందస్తుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 9–45 వరకు, మధ్యాహ్నం 1 గంట నుంచి 2–15 గంటల వరకు పరీక్షా సెంటర్ లోనికి అభ్యర్థులను అనుమతించడం జరుగుతుందని, పరీక్ష సమయానికి 15 నిమిషాల ముందే మెయిన్ గేట్ మూసి వేయడం జరుగు తుందని, సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితిలో అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి పరీక్షా సమయానికి ముందస్తుగా వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాయాలని, అభ్యర్థులు తమ వెంట ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్ వంటివి, అనుమతి లేనివి తీసుకొని రావద్దని, అభ్యర్థులు చెప్పులు మాత్రమే వేసుకరావాలని, మహిళలు విలువైన ఆభరణాలు ధరించి పరీక్ష హాలుకు రావద్దని సూచించారు.

ఒరిజినల్ హాల్ టికెట్ తో పాటు ఒరిజినల్ వ్యాలిడిటి ఫోటో ఐ.డి. గుర్తింపు కార్డు తీసుకొని రావాలని సూచించారు. జిల్లాలో 73 పరీక్షా కేంద్రాలలో 21,937 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్ళే సమయంలో క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపనున్నందున అభ్యర్థులు ఆభరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లు వెంట తీసుకొని రావద్దని అభ్యర్థులకు తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్ పై ఫోటో, సంతకం పరిశీలన చేసుకోవాలని, హాల్ టికెట్ పై ఫోటో సరిగ్గా లేని పక్షంలో గెజిటెడ్ అధికారి చే ధృవీకరించిన 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లు తీసుకొని రావాలని, లేనిపక్షంలో పరీక్ష రాయడానికి అనుమ తించబోరని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ఓ.ఎం.ఆర్. షీట్ పై సూచనలు చదవాలని, హాల్ టికెట్ నెంబర్, ప్రశ్నా పత్రం నెంబర్ సరిగ్గా నమోదు చేయాలని, ప్రశ్న పత్రంలో ఏమైనా ప్రింటింగ్ సరిగా లేకపోతే వెంటనే ఇన్విజిలేటర్ కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా హాల్ లో ప్రతి అరగంటకు ఒకసారి బెల్ మోగించడం జరుగు తుందని, చివరి 5 నిమిషాలను సూచిస్తూ హెచ్చరిక బెల్ మోగుతుందని , దీనికి అనుగుణంగా అభ్యర్థులు పరీక్ష రాయాలని కలెక్టర్ తెలిపారు. ఓఎంఆర్ షీట్ పై వైటనర్, ఎరైజర్, వివిధ రకాల ట్యాంపరింగ్ పాల్పడితే ఆ ఓఎంఆర్ షీట్ చెల్లదని, పరీక్షా కేంద్రాల్లో ఇతరులతో మాట్లాడటం, పరీక్ష ముగిసిన తరువాత అభ్యర్థులు తమ ఓఎంఆర్ షీట్ ను ఇన్విజిలేటర్ అప్పజెప్పిన తర్వాత ఎడమచేతి బొటనవేలి ముద్ర ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.

# బక్రీద్, తోలి ఏకాదశి సందర్భంగా భద్రతా ఏర్పాట్లు



**కోరుట్ల – ప్రభాత సూర్యుడు :** జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు బక్రీద్, తోలి ఏకాదశి పండుగల సందర్భంగా కోరుట్ల పట్టణంలో అన్ని మసీదుల, ఆలయాల ప్రార్థన మందిరాల వద్ద శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పకడ్బందీగా అన్ని భద్రతా ఏర్పాటు చేశారు.. బక్రీద్, తొలి ఏకాదశి పండుగలు భక్తిశ్రద్ధతో జరుపుకొని ప్రజలందరూ సుఖశాంతులతో ఆనందంగా గడపాలని ఆశిస్తున్నామని కోరుట్ల సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సైఈ .కిరణ్ కుమార్ ఆకాంక్షించారు.. పట్టణంలోని అల్లామియా గుట్టలోని ఈద్గా, ఐబి లోని ఈద్గా మజీద్, రహీంపూర లోని ఖూబా మజీద్ లతోపాటు ప్రధాన దేవాలయాల వద్ద గట్టిబందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈద్ అల్ ఆధా(బక్రీద్), తొలి ఏకాదశి పండుగలు సందర్భంగా ఈద్గాలు, మసీదు దేవాలయాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రార్థనలు, పూజలు చేసుకుని విధంగా కోరుట్ల పట్టణంలో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, సోషల్ మీడియా పై నిఘా ఉంచామని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, భారతదేశం ఒక సర్వమత సమ్మేళనం అని కోరుట్ల పట్టణం హిందూ ముస్లిం సోదర భావానికి ప్రతిక అని ఒకరి మనోభావాలను మరోకరు గౌరవించుకుంటు , శాంతి భద్రతలకు భంగం, వాటిల్లకుండా ప్రభుత్వం సూచించిన నియమ నింబధనలనం పాటిస్తూ ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో సంతోషంగా పండుగలు జరుపుకున్నారని, త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగను ముస్లిం సోదరులందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పండుగలు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవడానికి పోలీసులు సహకరించిన పట్టణ లోని పీస్ కమిటీ సభ్యులకు , ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, కోరుట్ల ఎస్సై ఈ కిరణ్ కుమార్, కథలాపూర్ ఎస్సై కిరణ్ ,పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



**వివాదం సద్దుమణిగిన...**

## ఆత్మగౌరవం కోసం పోరాడతా: సర్పంచ్ నవ్య



**హన్మకొండ – ప్రభాత సూర్యుడు :** స్టేషన్‌ఘనపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే రాజయ్యతో జానకిపురం సర్పంచ్ నవ్యకు ఉన్న వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది. జానకిపురం సర్పంచ్ నవ్యకు రూ. 25 లక్షల సీడీఎఫ్ నిధుల ప్రోసిడింగ్ ఇచ్చినట్లు ఎమ్మెల్యే రాజయ్య తెలిపారు. గ్రామా భివృద్ధికి నిధులు ఖర్చు చేస్తామని సర్పంచ్ నవ్య చెప్పారు. ఎమ్మెల్యే రాజయ్య వద్ద తన భర్త తీసుకున్న రూ. 7 లక్షలు తిరిగి ఇస్తామని నవ్య వెల్లడించారు. గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే రాజయ్య ఇప్పటి వరకు ఎలాంటి నిధులు ఇవ్వలేదని, గతంలో జరిగిన గొడవకు ఎమ్మెల్యే రాజయ్య తనకు క్షమాపణలు చెప్పారని సర్పంచ్ నవ్య పేర్కొన్నారు. తాము ఏనాడు డబ్బుల కోసం ఆశ పడలేదని, ఆత్మగౌరవం కోసం పోరాడతామని నవ్య వెల్లడించారు. తాము ఆస్తులను అమ్ముకుని గ్రామ అభివృద్ధి చేస్తున్నామని ఆమె తెలియజేశారు. తాను చట్టప్రకారం పోరాడతానని, జాతీయ, రాష్ట్ర మహిళా కమిషన్ ద్వారా ఎమ్మెల్యే రాజయ్యపై పోరాటం కొనసాగిస్తానని సర్పంచ్ నవ్య స్పష్టం చేశారు.

## తెలంగాణ బీజేపీ నాయకత్వానికి ట్రీట్‌మెంట్ అవసరం

**ఆ పార్టీ నేత జితేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు :** తెలంగాణ బీజేపీ నాయకత్వంపై ఇప్పటికే చాలా మంది నేతలు తీవ్ర అసంతృప్తితో లోలోపల రగిలి పోతున్నారు. తెలంగాణ బీజేపీ నాయకత్వానికి ట్రీట్‌మెంట్ అవసరమంటూ ఆ పార్టీ నేత జితేందర్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా పెను దుమారాన్నే రేపారు. ఓ చిన్న వీడియో ద్వారా తెలంగాణ నాయకత్వంపై జితేందర్‌రెడ్డి తన అసంతృప్తినంతా వెళ్లగక్కారు. అసలు ఆ వీడియోలో ఏముందంటే.. ఓ వ్యక్తి దున్నపోతును ట్రాలీలో ఎక్కించడానికి ట్రై చేస్తుంటాడు. అది ఎక్కకుంటే వాటి సీటుపై ఒక్క తన్ను తంతాడు. వెంటనే అది ట్రాలీ ఎక్కుతుంది. సేమ్ టు సేమ్ ట్రీట్‌మెంట్ తెలంగాణ బీజేపీ నాయకత్వానికి కూడా అవసరమని జితేందర్ రెడ్డి ఒక పోస్ట్ పెట్టారు. ఈ ట్వీట్‌ను అమిత్ షా, బీఎల్ సంతోష్, సునీల్ బన్సాల్ లాంటి అగ్రనేతలకు ట్యాగ్ చేశారు. అయితే జితేందర్ రెడ్డి కాసేపటికే ఆ పోస్టును డిలీట్ చేశారు. తెలంగాణలో బీజేపీ నాయకత్వం పని తీరు ఏమాత్రం బాగోలేదని ఆయన చెప్పకనే చెప్పారు. అలాగే తెలంగాణ బీజేపీ నాయకత్వంపై జితేందర్ రెడ్డి ఎంత అసహనంతో ఉన్నారనేది ఈ ట్వీట్‌ను చూస్తే అర్థమవుతోంది. మరోవైపు బీజేపీపై బహిరంగంగా జితేందర్ రెడ్డి ఇంత అసంతృప్తిని వెళ్లగక్కారంటే.. ఆయనేమైనా పార్టీ మారుతారా? అనేది ఆసక్తికరంగా మారింది.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com